క్లుప్తంగా

వాహనాల తనిఖీ

కలికిరి : రికార్డులు లేని వాహనదారులపై చర్యలు తప్పవని సీఐ అనీల్‌కుమార్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ముందు శనివారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులు లేని వాహనదారులు, లైసెన్స్ రికార్డులు, హెల్మెట్ లేని వారికి జరిమానా విధించి హెచ్చరించారు. ఏఎస్ఐ మహబూబ్ బాషా, పీసీలు పాల్గొన్నారు.

ఆనంద్ యాదవ్‌కు సత్కారం



ఆనంద్‌ను సత్కరిస్తున్న ప్రతినిధులు

మదనపల్లె : కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ న్యాయ విభాగం నాయకులు, రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు తుర్లు ఆనంద యాదవ్‌ను సంఘ ప్రతినిధులు, స్థానికులు శనివారం సత్కరించారు. సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా సమావేశమైన ప్రతినిధులు వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎం.రెడ్డిబాబు యాదవ్, నరేష్‌యాదవ్, గోపాల్ యాదవ్, షేక్ అబ్దుల్లా, షేక్ రహీమ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



అమరనాథ్‌ను పరామర్శిస్తున్న పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

మదనపల్లె : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడిని శనివారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పరామర్శించారు. కురబలకోట మండలం కనసానివారిపల్లె గ్రామం కొండతూర్పు దిగువపల్లెకు చెందిన వై.అమరనాథరెడ్డి రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డాడు. మదనపల్లెలో చికిత్సపొందుతున్న ఆయన్ను ఆస్పత్రికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఎంపీ మిథున్‌రెడ్డి విడుదల కావాలని పూజలు



అంకాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పీలేరు : అక్రమ కేసులో జైల్లో ఉన్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి విడుదల కావాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం స్థానిక రౌద్రాల అంకాలమ్మ ఆలయంలో తిమ్మాపురంకు చెందిన బాబు, శారదమ్మ దంపతుల ఆధ్వర్యంలో 300 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హరిత, చక్రధర్, ఆనంద్, అమరనాథరెడ్డి, ఉదయ్, నారే వెంకటరమణారెడ్డి, షాకీర్, రమేష్‌రెడ్డి, కుచ్చు, జయపాల్‌రెడ్డి, పెద్దోడు, జయరామచంద్రయ్య, శ్రీనివాసులు రెడ్డి, దావూద్, సురేంద్రరెడ్డి, విక్టరీ వెంకటరమణారెడ్డి, రియాజ్, అనుష్క, మునీర్, సహదేవరెడ్డి, నాగేశ్వరి, టర్నింగ్ సూరి పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

కలకడ : విద్యతోనే ఉన్నతశిఖరాలు సాధ్యమని మండలంలోని కదిరాయచెర్వు పంచాయతీ సర్పంచ్ లక్ష్మీప్రసన్న అన్నారు. శనివారం కదిరాయచెర్వు ఉన్నతపాఠశాలలో గత ఏడాది 10వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన రెడ్డిప్రియకు రూ.1,116, ద్వితీయ స్థానం సాధించిన నీలాంబరికి రూ.516, తృతీయ స్థానం సాధించిన కుసుమకు రూ.516లు నగదు బహుమతిని అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించిన వారికి కత్తి రెడ్డెమ్మ వెండి వస్తువులు వితరణ చేసి ప్రోత్సహించారు. ఈ ఏడాది 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభకనపరిచిన వారికి కూడా ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్‌నాయుడు, హెచ్‌యం శ్రీనివాసులు, పోస్ట్‌మెన్ కమల్‌నాథ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వస్థలాలు ఆక్రమిస్తే కఠినచర్యలు


మదనపల్లె రూరల్ : మండలంలోని ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమనిర్మాణాలు చేస్తే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం కోళ్లబైలు పంచాయతీలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు, ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం, మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యంతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రభుత్వస్థలాల్లో అక్రమంగా నిర్మించిన పునాదులను జేసీబీతో తొలగించారు.

గుణం కలిగిన స్త్రీ సమాజానికి వెలుగు

కురబలకోట: సమాజంలో స్త్రీ స్థానం అత్యంత కీలకమైనదని, గుణం కలిగిన స్త్రీ ఇంటికే కాదు సమాజానికి ఆభరణం లాంటిదని హైదరాబాదు నగరం మౌళాళిలోని బేతని ప్రార్థన మందిరం దైవ సేవకురాలు డాక్టర్ సృజన అన్నారు. అంగళ్లులోని సీయోను ప్రార్థన మందిరంలో శనివారం డివిజన్ స్థాయిలో స్త్రీల కూటమి పెద్ద ఎత్తున నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె వాక్యోపదేశంగావిస్తూ గుణం కలిగిన స్త్రీకి దేవుని సాయం ఉంటుందన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- ఆకట్టుకున్న శ్రీకృష్ణ, గోపిక వేషధారణలు
- భక్తులతో కిటకిటలాడిన గోవర్ధనగిరి



గుర్రంకొండ : శ్రీకృష్ణమందిరంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు



మదనపల్లె : స్వామి కళ్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు



కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న నిస్సార్‌అహ్మద్, మనూజరెడ్డి తదితరులు



అలంకరణలో శ్రీకృష్ణ సమేత రుక్మిణి, సత్యభామ



గుర్రంకొండ : కృష్ణుడు వేషంలో ఆకట్టుకొన్న చిన్నారులు



పీలేరు: శ్రీకృష్ణుని ఊరేగింపు కార్యక్రమంలో యాదవులు



తంబళ్లపల్లె : కృష్ణుడి వేషధారణ చిన్నారులు

మదనపల్లె సిటీ : శ్రీకష్ణాష్టమి వేడుకలు మదనపల్లె పట్టణంలో శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక అనపగుట్ట గోవర్ధనగిరిలోని శ్రీకృష్ణ ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. ఉదయంలో ఆలయంలో అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ఆవరణంలో రుక్మిణి,సత్యభామ సమేత శ్రీకృష్ణ కళ్యాణోత్సవం వేదపండితుల వేద మంత్రోచ్చరణల నడుమ కన్నుల పండువగా జరిగింది. సాయంత్రం స్నపనోత్సవం, వసంతోత్సవం నిర్వహించారు. నిర్వాహకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో గోశాలలో గోవులకు ప్రత్యేక పూజలు చేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు:
ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపిక వేషధారణలతో పలు పాటలకు చేసిన నృత్యాలను అందరిని అలరించాయి.

ఉల్లాసంగా ఉట్టి కొట్టే కార్యక్రమం:
ఆలయ ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఉల్లాసంగా జరిగింది. యువకులు ఉట్టి కొట్టేందుకు పోటీలు పడ్డారు. కొందరు యువకులు చివరకు ఉట్టి కొట్టారు. స్థానిక దేవళంవీధిలోని శ్రీప్రసన్న వెంకటరమణస్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీకృష్ణుడి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. అర్చకులు గోవర్ధన్‌భట్టార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గోవర్ధనగిరిని దర్శించుకున్న నిస్సార్‌అహ్మద్:
కృష్ణాష్టమి పురస్కరించుకుని గోవర్ధగిరిలో వెలసిన శ్రీకృష్ణ ఆలయంను వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు గురుశంకర్, వెంకటయ్య, సురేష్, చలపతి, రెడ్డప్పయాదవ్, బాలకృష్ణయాదవ్ స్వాగతం పలికి స్వామి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో జరిగిన కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. గోశాలలో గోపూజలో పాల్గొన్నారు.అలాగే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వి.మనూజరెడ్డి, కౌన్సిలర్లు రజని, ఈశ్వర్‌నాయక్, శారదరెడ్డి, నాయకులు మునిశేఖర్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్ యాదవ్, శంకరానంద్, అమరనాథరెడ్డి, కేశవ,పవన్‌తేజ, శంకరయ్య, ఖాన్, సాదిక్, జబివుల్లా తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, బీజేపీ నాయకులు స్వామిని దర్శించుకున్నారు.

గుర్రంకొండలో..
గుర్రంకొండ : మండలంలోని గుర్రంకొండ, సరిమడుగు గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక ఇందిరమ్మ కాలనిలో శ్రీకృష్ణ మందిరంలోను ,శ్రీకన్యకాపరమేశ్వరీ ఆలయంలలోనూ, గీతాపారాయణ మందిరంలో కృష్ణుని తమ ఇంటికి ఆహ్వానిస్తూ పిండితో కృష్ణుని పాదాలు వేశారు. రంగురంగుల పుష్పాలతో కృష్ణుని అందంగా అలంకరించి అటుకుల పాయసంతో నైవేద్యం సమర్పించి ఘనంగా పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయాల్లో గీతాపారాయణం కావించారు. అనంతరం చిన్నారుల కృష్ణుని వేషాలు అందర్ని అలరించాయి.

వేడుకగా కృష్ణాష్టమి
తంబళ్లపల్లె : మండలంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలువురు ఇళ్లల్లో క్రిష్ణ మండపం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. పిండివంటలతో సంతోషాన్ని పంచుకున్నారు. చిన్నారులు మగ పిల్లలకు కృషుడి వేషధారణ, ఆడపిల్లలకు గోపిక,రాధ వేషధారణలు చేసి వారి హావభావాలు చూసి ఆనందంతో వారి తల్లిదండ్రులు మురిసిపోయారు. తంబళ్లపల్లెకు చెందిన అరవిందరెడ్డి, అంజలి దంపతుల కుమారుడు కార్తీకేయరెడ్డి, పేయలవారిపల్లెకు చెందిన సునిల్‌కుమార్‌రెడ్డి, సుప్రజల కుమారుల దంపతుల కుమారుడు యత్విక్‌రెడ్డిలకు కృష్ణుడి వేషధారణ చేశారు.

రామసముద్రంలో..
రామసముద్రం : మండలంలోని దిన్నిపల్లి లో వెలిసిన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి, కేసీపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల్లో శనివారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్వామివార్లకు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దిన్నిపల్లిలో ఆలయం వద్ద చిన్నికృష్ణ వేషధారణలో చిన్నారులు అలరించడం భక్తులను ఆకట్టుకుంది.

పీలేరులో..
పీలేరురూరల్ : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పీలేరులో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపంలో యాదవుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టణంలో మంగళవాయిద్యాలు, పిల్లన గ్రోవి నడుమ ఘనంగా ఊరేగింపు చేపట్టారు. శ్రీకృష్ణుని వేషధారణలు ఆకట్టుకున్నాయి. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఘనంగా ఆడికృత్తిక వేడుకలు



కావళ్లతో మొక్కులు తీర్చడానికి వెళుతున్న భక్తులు

మదనపల్లె సిటీ : ఆడికృతిక పురస్కరించుకుని పట్టణంలోని శివాలయాల్లో శనివారం వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యస్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు జరిగాయి. హరోహర నామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. స్థానిక బెంగళూరురోడ్డులోని శ్రీయోగభోగేశ్వరస్వామి ఆలయంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యస్వామికి అభిషేకం, హోమాలు అర్చకులు లక్ష్మణ, మురళి నిర్వహించారు. స్వామికి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్థానిక దేవళంవీధిలోని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో బాలసుబ్రమణ్యంకు అర్చకులు ఆలూరి ఫణికుమార్‌శర్మ ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్థానిక నిమ్మపల్లె రోడ్డులోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆడికృత్తిక మహోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని పలువురు భక్తులు కావళ్లతో తిరుత్తణికి స్వామి మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లారు.

వధూవరులకు మాజీ మంత్రి ఆశీర్వాదం



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నిసార్‌అహ్మద్

మదనపల్లె రూరల్ : పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు రోజా, ముఖేష్‌లను మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ ఆశీర్వదించారు. పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం కల్లూరు ఎంపీటీసీ మంజుల, సీటీఎంకు చెందిన ప్రకాష్ ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. వివాహానికి హాజరైన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలను ఆత్మీయంగా పలుకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, త్వరలో మంచి రోజులు రానున్నాయని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, వైఎస్సార్ సీపీ నాయకులు మునిశేఖర్, నాగభూషణం, కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్, ఖాదర్, చరణ్, శ్రీకాంత్, శంకరనాయక్, మల్లికార్జున, ఆర్టీఏ నూర్, ఫయాజ్‌ఖాన్, సాదిక్, అబ్దుల్లా, నూర్, యాసిన్, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల



మాజీ ఎమ్మెల్యే చింతలను సన్మానిస్తున్న యూత్ రాష్ట్ర కార్యదర్శి రాహుల్‌చక్రవర్తి రెడ్డి

కలికిరి(వాల్మీకిపురం) : క్షేత్ర స్థాయిలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం వాల్మీకిపురంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతలను ఇటీవల నూతనంగా వైఎస్సార్‌సీపీ యువత విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కలికిరి మండలానికి చెందిన రాహుల్‌చక్రవర్తి మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో నూతన కమిటీల నియామకంతో నాయకులు, కార్యకర్తలలో నూతనోత్సాహం కలిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, గిరీష్‌రెడ్డి, వినీష్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, భరత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ.కోటికి పైగా పెండింగ్‌లో ఉపాధి బిల్లులు

పెద్దతిప్పసముద్రం : ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలానికి సంబంధించి రూ.కోటికి పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. కూలీలకు సంబంధించి ఆరు వారాల బిల్లులు వారి ఖాతాల్లోకి పడకపోవడంతో పనులు చేసేందుకు కూలీలు అనాశక్తి చూపుతున్నారు. 20 గ్రామ పంచాయతీలు ఉండగా మండల వ్యాప్తంగా కేవలం కూలీల సంఖ్య 250 మందికి మించకపోవడం ఇందుకు నిదర్శనం. అంతేగాక మండలంలో ఒక్కొక్కటి రూ.32 వేల అంచనాతో మండలంలో 38 పశు నీటి తొట్టెల నిర్మాణం పూర్తయి నాలుగు నెలలు కావస్తున్నా ఇంత వరకు ఎలాంటి బిల్లులు మంజూరు కాకపోవడం శోచనీయం. అదే విధంగా మండలంలో 43 గోకలాల షెడ్లు కడితే మొదటి విడతగా అన్ని గోకులాలకు కలిపి రూ.42.50 లక్షలు మంజూరు కాగా మిగిలిన బిల్లులు మాత్రం పెండింగ్‌లో నిలిచిపోయాయి. అధికారులు చూస్తే బడ్జెట్ రిలీజ్ అయ్యే వరకు వేచి చూడాల్సిందేనని చెబుతున్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని వినతి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టౌన్ అపెక్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ సభ్యులు

మదనపల్లె సిటీ : పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని టౌన్ అపెక్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ సభ్యులు సబ్ కలెక్టర్ కళ్యాణికి వినతి పత్రం అందజేశారు. పట్టణంలో రోడ్లపై ఆక్రమణలు తొలగించి,విస్తరణ చేయాలని కోరారు. పార్కింగ్ స్థలాలు, రోడ్డు డివైడర్లు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్స్, జీబ్రాలైన్స్ వేసి ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్యపై సమీక్షించుటకు అధికారులతో సమీక్షించి ఒక కమిటీ వేయాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ అపెక్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు, సభ్యులు మునిరత్నం, టీ.ఎస్.ఎ.క్రిష్ణమూర్తి, శకుంతలమ్మ, మునిగోపాలకృష్ణ, ధనలక్ష్మి,వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

మూడు దశాబ్దాల తర్వాత అపూర్వ కలయిక



హార్సిలీహిల్స్‌పై పూర్వ న్యాయ విద్యార్థులు

బి.కొత్తకోట : కలిసి ఐదేళ్లపాటు న్యాయ విద్య అభ్యసించి ప్రస్తుతం వివిధ హోదాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా 30 ఏళ్ల తర్వాత బి.కొత్తకోట మండలంలోని హార్సిలీహిల్స్‌పై శనివారం కలుసుకుని సరదగా గడిపారు. పాండిచ్చేరి అంబేడ్కర్ న్యాయ కళాశాలలో 1989–94 మధ్య వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు న్యాయ విద్యను అభ్యసించారు. వీరంతా ప్రస్తుతం న్యాయ వ్యవస్థలో మెజిస్ట్రేట్లు, న్యాయవాదులు, లీగల్ అడ్వయిజరీ ఇలా వృత్తిపరంగా వివిధ చోట్ల పని చేస్తున్నారు. వీరితో కలిసి చదువుకున్న వారిలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు ఎన్.అనీషారెడ్డి ఒకరు. నాటి న్యాయ విద్యార్థులతో సమావేశం కావాలని నిర్ణయించిన ఆమె అందర్ని ఇక్కడికి ఆహ్వానించారు. కొండపైన విడిది చేసిన 30 మంది నాటి విద్యార్థులు హార్సిలీహిల్స్‌పై సమావేశం అయ్యారు. కొండపై ప్రకృతి అందాలను తిలకిస్తూ ఒకరి విషయాలు ఒకరు చెప్పుకొంటూ సరదా గడిపారు.

శ్రీలక్ష్మీ నారసింహుడికి ప్రత్యేక పూజలు



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

గుర్రంకొండ : మండలంలోని గుర్రంకొండ, తరిగొండ గ్రామాల్లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయాల్లో స్వామివార్లకు విశేషపూజలు నిర్వహించారు. శనివారం టీటీడీ వారి ఆధ్వర్యంలో తరిగొండ ఆలయంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారికి పలు రకాల నైవేద్యాలు సమర్పించి అభిషేకాలు, అర్చనలు చేశారు. తోమాల సేవ, ఏకాంతసేవ కావించారు. ఈసందర్భంగా స్వామివారిని రంగురంగుల పుష్పాలతో అందంగా అలంకరించారు. చారిత్రాత్మక గుర్రంకొండ కోటలోని శ్రీ నృసింహస్వామి ఆలయంలో వేకువజామేన అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని స్వామివార్లను సేవించుకొన్నారు. అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయఅర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌పై ఆరోగ్యశాఖ మంత్రి



బీజేపీ నాయకులతో మంత్రి సత్యకుమార్ యాదవ్

బి.కొత్తకోట : వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండలంలోని హార్సిలీహిల్స్‌పై విడిది చేశారు. శుక్రవారం రాత్రి ఇక్కడికి వచ్చిన ఆయన గవర్నర్ బంగ్లాలో విడిది చేశారు. కొండపై పర్యటించిన ఆయన ప్రకృతి అందాలను తిలకించారు. అటవీ ప్రాంగణం పరిశీలించారు. శనివారం ఆయన్ను మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, బీజేపీ సీనియర్ నేత చల్లపల్లె నరసింహారెడ్డి, గుత్తా హరికృష్ణ, గోరంట్ల రమేష్, ఆకులవారిపల్లె సురేంద్రరెడ్డి, గోల్డెన్‌వ్యాలీ చైర్మన్ రమణారెడ్డి, శోభారాణీ, వివిధ ప్రాంతాల నుంచి బీజేపీ నేతలు వచ్చి కలిశారు. అందరితో ముచ్చటించి, నాయకుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి వెనుతిరిగి వెళ్లారు.

వైఎస్సార్‌సీపీలో నూతన కమిటీల నియామకం



నియామక పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షులు ఆకేపాటి అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పీలేరు మండలానికి చెందిన నాయకులు వివిధ పదవులు కల్పించి పార్టీలో సముచిత స్థానం కల్పించినట్లు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. పదవులు పొందిన వారి వివరాలిలావున్నాయి. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె. మహిత, వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా సుంకర చక్రధర్, వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిన్నయల్లప్ప, మైనారిటీ విభాగం రాష్ట్ర జాయింట్ కార్యదర్శిగా షేక్ షాకీర్, రాష్ట్ర మహిళా జాయింట్ కార్యదర్శిగా హరితను నియమించారు.

పార్టీలో జిల్లా స్థాయి పదవులు
నారే వెంకటరమణారెడ్డి, కాగతి ఆనందబాబు, జాగిరుకుంట రాజ్యలక్ష్మి, పూజారి నాగరాజమ్మ, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మూరే భువనేశ్వర్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, షేక్ ఆబిద్, పరమేశ్వర ప్రసాద్, షేక్ రియాజ్, విక్రంరెడ్డి, నల్లంకి నాగేంద్రబాబు, ఎస్. మహమ్మద్ షాకీర్ అలి, ప్రవీణ్‌కుమార్, గుర్రం సురేంద్రరెడ్డి, ఎస్. ఉబేదుల్లా, లోకనాథరెడ్డి, బలరాం, ఎస్. జాకీర్, సురేష్‌బాబు, ప్రసాద్ రెడ్డి, వంశీధర్‌రెడ్డి, కుసుమశేఖర్‌రెడ్డి, మునీర్, ప్రేమ్‌కుమార్‌నాయక్, అల్లాబక్షు, సపూరా, గిరీషకుమార్, కరీముల్లా, జనార్దన్‌రెడ్డి, శ్రీరాంసుధాకర్, గాయం భాస్కర్‌రెడ్డి, ఎన్.వి. చలపతి, కాగతి వినోద్, దూదేకుల మస్తాన్ జిల్లా స్థాయి పదవులు పొందారు.

నియోజకవర్గ స్థాయి పదవులు
షేక్ దావూద్, లక్ష్మీదేవి, లోకనాథం, షేక్ షబ్బీర్, మేకల రెడ్డెప్పరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి ఉన్నారు.

మండల స్థాయిలో పదవులు
దండు జగన్‌మోహన్‌రెడ్డి, ఎస్. మస్తాన్, ఇబ్రహీం, పి.వి. రమేష్‌రెడ్డి, బి. దినేష్, టి. రాజేశ్వరి, చక్రపాణిరెడ్డి, నాగభూషణం, వెంకటేశ్వర, ఎం. మధు, ఎం. మునీంద్ర, ఎస్. మసూద్, ఎస్.కె. మహమ్మద్ ముస్తాక్, సందీప్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, వరుణ్‌సాయి. రామాంజులు, సుబ్రమణ్యం, రవీంద్రరెడ్డి, మహబూబ్‌బాషా, ఎస్. షబీనా, షాహీర్‌బాషా, రామచంద్ర, ఇస్మాయిల్, వెంకటప్పనాయుడు, శ్రీనాథరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, జవహర్‌బాషా, దాదావల్లి, సురేష్‌రెడ్డి, రామిరెడ్డి, మార్కొండేయరెడ్డి, దీపక్, హరినాథ్, బుల్లెట్ శేఖర్, మోహన్ బాబు, సునీల్‌కుమార్, మహేష్‌నాయక్, నాగరాజ, మదుసూదన్‌రెడ్డి, గంగాధర, శ్రావణ్, మల్లికార్జున, షరీఫ్, మహమ్మద్ షాకీర్, షాహీర్ బాషా పదవులు పొందారు.